www.samasamajam.in

# సమ సమాజం

తెలుగు దిన పత్రిక

తెలంగాణ | శని వారం, 23 జూలై 2022 | ఎడిటర్: గోసుకొండ పృధ్విరాజు | సంపుటి - 07, సంచిక-109 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# ఎడ్యుకేషన్ హబ్‌గా సిరిసిల్ల జిల్లా

## రాష్ట్రంలో విద్యారంగం బలోపేతానికి చర్యలు ▪ బిసి స్టడీ సర్కిల్‌కు శాశ్వత భవనం నిర్మిస్తాం: కెటిఆర్

**రాజన్నసిరిసిల్ల, జూలై 22 (సమ సమాజం):** ఎనిమిదేళ్లలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి నిధులు పెంచి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నామని అన్నారు. సిరిసిల్లలోని బీసి స్టడీ సర్కిల్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. అభ్యర్థులకు రూ.2 లక్షల విలువైన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. త్వరలోనే జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ శాశ్వత భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు. సిరిసిల్లలోని సినారె కళామందిరంలో 500 మందికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. వంద పైచిలుకు మందికి ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరో 134 స్టడీ సర్కిళ్లను సీఎం కేసీఆర్ మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సిరిసిల్ల, వేములవాడ దుర్భిక్ష ప్రాంతాలుగా ఉండేవని, సాగు జలాలు అటుంచి తాగునీటికి కూడా గోసపడే పరిస్థితి ఉండేదని మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. బోర్లు వేసి బొక్కబోర్లా పడ్డ తెలంగాణ.. నేడు సాగు, తాగునీటి రంగంలో స్వయం సమృద్ధి సాధించిందని తెలిపారు. 75 ఏళ్లలో ఎవ్వరూ చేయనివిధంగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పాటయ్యాక మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసుకున్నామని, కాళేశ్వరంసహా అనేక ప్రాజెక్టులు కట్టి నీటిగోస తీర్చామన్నారు. ఫలితంగా తెలంగాణ.. దేశంలోనే ధాన్యపు బాండాగారంగా మారిందన్నారు. సిరిసిల్ల జిల్లాలో మధ్య మానేరు జలాశయం, అన్నపూర్ణ రిజర్వాయర్ కట్టామని, సాగునీటిలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్వయం సమృద్ధి సాధించిందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శిక్షణ ఐఏఎస్‌లకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరు మీటర్లు పెరిగిన భూగర్భ జలం ఓ పాఠంగా మారిందని చెప్పారు. తెలంగాణ వచ్చిన కొత్తలో తలసరి ఆదాయం 1,24,000 ఉండేదని, ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయం 2,78,000కు అంటే 130 శాతం పెరిగిందని కేటీఆర్ స్పష్టంచేశారు.



2వ

# ద్రౌపది ముర్ముకు శుభాకాంక్షల వెల్లువ



అభినందనలు తెలిపిన ఉపరాష్ట్రపతి వెంకయ్య

**న్యూఢిల్లీ, జూలై 22 (సమ సమాజం):** భారత నూతన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు శుక్రవారం కలిసారు. నూతన రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా ద్రౌపది ముర్ముకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దాదాపు 15 నిమిషాల పాటు ఆమెతో ఆయన సమావేశం అయ్యారు. అంతకు ముందు రాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత ద్రౌపది ముర్మును ప్రధాని మోడీ కలిశారు. ఎన్నికల్లో రాష్ట్రపతిగా విజయం సాధించిన ద్రౌపది ముర్ముకు దేశవ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీ ముద్దుబిడ్డ కొత్త చరిత్ర సృష్టించారంటూ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ముర్ముపై పోటీ చేసిన విపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హా కూడా అభినందనలు తెలియజేశారు. కానీ,తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటి వరకూ కూడా ద్రౌపది ముర్ముకు కనీసం శుభాకాంక్షలు కూడా తెలియ జేయలేదు. సీఎం కేసీఆర్ తనయుడు, మంత్రి కేటీఆర్ ద్రౌపది ముర్ముకు శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం11: 57 నిమిషాలకు ట్వీట్ చేశారు. 'భారతదేశ 15వ రాష్ట్రపతిగా ఎన్నికైన గౌరవనీయులైన శ్రీమతి ద్రౌపది ముర్ముకు అభినందనలు. మీరు రాష్ట్రపతి అయ్యాక తాము ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు, తెలంగాణలో గిరిజన రిజర్వేషన్ల పెంపుదల బిల్లులు ఆమోదం పొందుతాయి' అని ఆశిస్తున్నామంటూ ట్వీట్ చేశారు.

## ఇడి చీఫ్‌గా బండి సంజయ్ నియమించారా ?

థాంక్స్ మోడీగారూ అంటూ కెటిఆర్ సెటైర్



**హైదరాబాద్, జూలై 22 (సమ సమాజం):** సీఎం కేసీఆర్‌కు కూడా ఈడీ విచారణ తప్పదన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలకు మంత్రి కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బండి సంజయ్‌ని ఈడీ చీఫ్‌గా నియమించిన ప్రధానికి కృతజ్ఞతలంటూ సెటైర్ వేశారు. దేశాన్ని నడుపుతున్న డబుల్ ఇంజిన్ మోదీ, ఈడీ అని దీంతో అర్థమవుతున్నదని ట్వీట్ చేశారు.కేసీఆర్.. నువ్వు చేసిన అవినీతికి నీ మీద కూడా కేసులు పెట్టడం గ్యారంటీ.. రేపు

2వ

# హర్ ఘర్ తిరంగా

ఇంటిపై జెండా ఎగురేయండి: మోడీ



**న్యూఢిల్లీ, జూలై 22 (సమ సమాజం):** భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్న సంద ర్భంగా ప్రతి ఇంటిపై ఆగస్టు 13,14 తేదీల్లో జాతీయ జెండాను ఎగురవేయాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ కార్యక్రమం ద్వారా హర్ ఘర్ తిరంగా ఉద్యమం మరింత బలోపేత మవుతుందని అన్నారు. ఆగస్టు 13, 14 తేదీ ల్లో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం లేదా ప్రదర్శించడం చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. 1947 జులై 22న త్రివర్ణ పతాకాన్ని ఆమోదించిన సందర్భంగా మోదీ వరుస ట్వీట్లు చేశారు. హర్ ఘర్ తిరంగా ఉద్యమం త్రివర్ణ పతాకంతో మనకున్న అను బంధాన్ని మరింత పెంచుతుందని మోదీ అన్నారు. వలస పాలనలో స్వేచ్ఛా భారతం, త్రివర్ణ పతాక రెపరెపల కోసం పోరాడిన వారి ధైర్యాన్ని, కృషిని ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేసుకున్నారు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు.. తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెండాగా స్వీకరించడానికి దారి తీసిన అధికారిక సమాచార వివరాలను సైతం మోదీ ట్విట్టర్‌లో షేర్‌చేశారు.

# కాళేశ్వరం విషయంలో బీజేపి టీఆర్ఎస్ కుమ్మక్కు

అవినీతి గురించి తెలిసినా కిమ్మనని ప్రధాని మోడీ

రెండు పార్టీలపై మండిపడ్డ ఎంపి ఉత్తమ్ కుమార్



**హైదరాబాద్, జూలై 22 (సమ సమాజం):** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీజేపి టీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ నీటి ప్రాజెక్టుల పట్ల రెండు పార్టీలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. లక్షా 20 వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ టూరిస్ట్ స్పాట్ గా మారిందని.. ఇరిగేషన్ కు ఉపయోగపడిన దాఖలాలు లేవని చెప్పారు. క్లౌడ్ బరస్ట్ వల్ల కాళేశ్వరం మునిగిందని సిల్లీ కామెంట్లు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో అవినీతి జరిగిందని ప్రధానికి తెలిసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. తుమ్మడిహట్టి దగ్గర నిర్మించాల్సిన ప్రాజెక్టును వేరేచోట నిర్మించడం వల్ల అదిలాబాద్ కు నష్టం వాటిల్లుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తుమ్మడిహట్టి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కాళేశ్వరంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు ఏపీ అక్రమ ప్రాజెక్టులపై సుప్రీంకోర్టులో స్టే తీసుకువస్తామన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పై మరో 4 టీఎంసీల నీరు ఏపీ తీసుకుంటున్నా

2వ

## ముర్ము గెలుపుతో దేశంలో కొత్త ఉత్సాహం

- ప్రజలు స్వచ్ఛందంగా సంబరాలు చేసుకున్నారు
- ఎపిలో వందశాతం ఓట్లు పడడం విశేషమన్న కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ, జూలై 22 (సమ సమాజం):** రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము గెలుపుతో దేశంలో కొత్త

2వ

# కాళేశ్వరం డిజైన్ లోపాల వల్లే గోదావరి ముంపు

ముంపు ప్రాజెక్టుగా మారిందని డీకే అరుణ విమర్శ



**మంచిర్యాల, జూలై 22 (సమ సమాజం):** కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లోపాల వల్లే గోదావరి ముంపు ప్రాంతాల సంఖ్య పెరిగిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆరోపించారు. మంచిర్యాల పట్టణంలోని పలు కాలనీలు, గ్రామాల్లోని వరద ముంపు ప్రాంతాలను డీకే అరుణ శుక్రవారం సందర్శించారు. వరదలకు నష్టపోయిన బాధితులను ఆమె పరామర్శించారు. అనంతరం డీకే అరుణ మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారు కుటుంబంగా మారిందని.. రాష్ట్ర ప్రజల బతుకులు మాత్రం మారలేదని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో వరద ఉధృతి వల్ల 9వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ఇంజనీర్‌గా మారి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక ముంపు ప్రాజెక్టుగా మారిందని డీకే అరుణ

2వ

## బిజెపి జెండాను చూస్తే టిఆర్ఎస్‌కు వణుకు

కామారెడ్డి జిల్లాలో నేతలపై దాడి దారుణం: బండి



**హైదరాబాద్, జూలై 22 (సమ సమాజం):** కామారెడ్డి జిల్లాలో బీజేపీ శ్రేణులపై టిఆర్ఎస్ మూకలు బరితెగించి దాడికి పాల్పడటం హేయం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. బీజేపీ జెండాను చూస్తేనే టీఆర్ఎస్ నేతలు గజగజ వణికిపోతున్నారని తెలిపారు. ప్రజా గోస - బీజేపీ భరోసా పేరుతో బీజేపీ నేతలు బైక్ ర్యాలీలతో గ్రామాల్లోకి వెళుతున్నారని బండి సంజయ్

2వ

# బిజెపి ఝూటా మాటలునమ్మొద్దు



కర్నాటకలో పెన్షన్ ఎందుకు 500 ఇస్తున్నారు

రైతుబంధు లాంటి పథకం ఎందుకు అమలు చేయరు

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి, జూలై 22 (సమ సమాజం):** రైతులకు ఎలాంటి కష్టం ఉండకూడదని సిఎం కెసిఆర్ పంట పెట్టుబడి సాయం ఇస్తున్నారని మం÷-తరి హరీష్ రావు అన్నారు. కానీ, బీజేపీ జూట మాటలు మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఏముంది? రైతు బంధు ఉందా? రైతు బీమా ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. పక్కన ఉన్న కర్ణాటకలో డబుల్ ఇంజిన్.. ఎందుకు 500 పింఛన్ ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో నాణ్యత లేని పనులు చేసి బిల్లులు లేపట్టే వారు. కానీ టీఆర్ఎస్ హయాంలో నాణ్యతతో కూడుకున్న

3వ

# భారీ వర్షాలతో ఉత్తర తెలంగాణకు అలర్ట్

ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ

మహబూబాబాద్‌లో పొంగుతున్న వాగులు



**హైదరాబాద్, జూలై 22 (సమ సమాజం):** భారీ వర్షల నేపథ్యంలో ఉత్తర తెలగాణలోని 5 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, జనగామ జిల్లాకు ప్రమాద హెచ్చరికలు జారీ చేసింది. రాగల 3 రోజులు పాటు రాష్ట్రంలో పలు చోట్ల మోస్తారు నుండి భారీ వర్షలు పడే సూచనలు ఉన్నాయిని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ రోజు ఉత్తర ఒరిస్సా పరిసర ప్రాంతాల్లో అల్పపీడన ద్రోణి కొనసాగుతూ.. సగటు సముద్ర మట్టం నుండి 5.8 కి.మీ ఎత్తుకి వెళ్లే కొలది నైరుతి దిశ వైపుకి వంపు తిరిగి ఉంది. మరొవైపు ఉత్తర - దక్షిణ ద్రోణి ఈరోజు దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక నుండి కొమరన్ ప్రదేశం వరకు సగటు సముద్ర మట్టం నుండి 0.9

2వ

## సంపాదకీయం

### సమస్యలను పక్కదారిపట్టించే ఎత్తుగడలు

ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య కావాల్సింది సయోధ్య..సమస్యలను ఉమ్మడిగా పరిష్కరించుకునే చొరవ కావాలి. గోదావరిలో ఉధృతంగా వరద రావడంతో నీళ్లన్నీ సముద్రం పాలయ్యాయి. వందలాది గ్రామాలు నీట మునిగాయి. లంకగ్రామాలు ఇంకా నీటినుంచి తేరుకోలేదు. ఇలా వరదలు వస్తే ఏం చేయాలన్న కార్యా చరణ ఉండాలి. పాలకులు అన్న వారికి విజన్ ఉండాలి. ఈ రకంగా ఇకముందు ఎప్పుడైనా వరదలు వస్తే ప్రజలను ఏ విధగా ఆదుకోవచ్చో అన్నది గమనించి ఇప్పటినుంచే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. గ్రామాలు నీట మునిగితే ప్రజలను రక్షించడం,సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వారికి భోజన సదుపాయాలు కలిగించడం. నీటిలో కొట్టుకుపోయిన వస్తువులను సమకూర్చి పెట్టడం, పశువులకు పశు గ్రాసం సిద్ధం చేయడం వంటివన్నీ కార్యాచరణ కావాలి. వరదలు వచ్చినా, నీట మునిగినా తమకు ప్రభుత్వాలు అండగా ఉంటాయన్న భరోసా ప్రజల్లో కల్పించాలి. అలాగే వరద ముంపునకు గురి కాకుండా గ్రామాల పునరుద్ధరణ చేయాలి. ఇవన్నీ వదిలేసి ప్రభుత్వాలు మిగతా విషయాలు మాట్లాడుతున్నాయి. అవసరం లేని విషయాల ను తెరపైకి తెస్తూ ప్రజల సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నాయి. బురద రాజకీయాలు చేయడం ముందు ప్రభుత్వాలు మానుకోవాలి. ఎపి సిఎం జగన్ వేలకోట్లు ప్రజలకు పంపిణీచేశామని, మనమంతా దేశానికి ఆదర్శంగా ఉన్నామని ప్రకటించుకున్నారు. అవన్నీ ప్రజల ఎదుగుదలను, అభిశృద్ధిని సూచించలేదని తెలుసుకోవాలి. ఇప్పుడు ఇరు రాష్ట్రాల సిఎంలు కలసి వరదల వల్ల కలిగిన నష్టాన్ని ,మున్ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చర్చించాలి. గోదావరిలో చుక్కనీరు కూడా సముద్రంలో కలవకుండా ఏం చేయవచ్చో చర్చించాలి. నీటీని వాడుకునే తెలివి లేదని కేంద్రాన్ని దుమ్మెత్తి పోస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్ ముందుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. పోలవరంతో భద్రాచలానికి ముంపు ప్రమాదం ఉందంటున్న ప్రభుత్వం అందుకు ప్రత్యామ్నాయం చూడాలి. ఏం చేస్తే పోలవరం ద్వార ముంపు కలగదో చర్చించాలి. కేంద్రాన్ని పక్కన పెట్టి ముందు ఇక్కడ సమస్యలపై ఇంజనీరింగ్ మెళకవులను ప్రకటించాలి. అంతేగానీ ఐదూళ్లు ఎపి నుంచి తెలంగాణలో కలపాలన్న డిమాండ్ వెనక సెంటిమెంట్, సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం తప్ప మరోటి కానరావడం లేదు. నిజానికి ఎపి యానాం గురించి డిమాండ్ చేయాలి. ఎక్కడో ఉన్న పుదుచ్చేరిలో యానాంను భాగం చేయకుండా ఎపిలో కలిపేలా చేయాలి. ఇవేవీ జగన్ చేయడు. ఇవేవీ సిఎం కెసిఆర్ చేయడు. ఇంకా ఎంతకాలం రాజకీయాలు చేస్తారన్నదే ముఖ్యం. తెలంగాణలో లేదా ఎపిలో ఇప్పటికిప్పుడు ఎన్నికలకు అవకాశం లేదు. ఎన్నికల తేదీలను ప్రకటిస్తే అసెంబ్లీని రద్దు చేస్తానని కెసిఆర్ సవాల్ చేశారు. అసెంబ్లీ రద్దుకు, ఎన్నికల తేదీ ప్రకటన రెండూ కేంద్రం తలచుకుని చేసేవి కావు. వాటికి ఇంకా చాలా టైమ్ ఉంది. కానీ.. అన్ని పార్టీల్లో ముందస్తు ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రతిపక్షాల్లో త్వరగా ఎన్నికలు రావాలన్న హడావిడి కనిపిస్తోంది. అందుకే చేరికల జోరు కనిపిస్తుంటే.. కాళేశ్వరంతో జరిగిన డ్యామేజ్‌ను కప్పిపుచ్చుకునే పనిలో అధికార టీఆర్ఎస్ ఉంది. అందుకే ఐదూళ్లతో ప్రజలపైకి సెంటిమెంట్ అస్త్రాన్ని వదిలింది. నిజానికి టీఆర్ఎస్ సర్కార్ కు ఎప్పుడు సమస్య వచ్చినా కేసీఆర్ వాడేది సెంటిమెంట్ అస్త్రాన్నే. ఇప్పుడు కూడా వరదలను అడ్డుపెట్టుకుని సెంటిమెంట్ రాజకీయం నడుపుతున్నారు. ప్రజలను ఏ విధంగా ఆదుకోవాలో అన్న ప్రధాన సమస్యను పక్కన పెట్టి కేంద్రాన్ని తిడుతూ..అదేపనిగా విమర్శిస్తూ..తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలను ఇటీవలి కాలంలో ముమ్మరం చేశారు. అందుకే అనూహ్యంగా పోలవరం అంశాన్ని,ఐదూళ్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చినట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. నిజానికి ఓ వైపు జనం వరదలతో అల్లాడుతున్నారు. గ్రామాలన్నీ చెరువులుగా మారాయి. ఎటూ వెళ్లలేని.. ఏం చేయలేని పరిస్థితి. కానీ.. సీఎం కేసీఆర్ మాత్రం సమీక్షలతో కాలం వెళ్లదీసి.. తర్వాత తీరిగ్గా ముంపు గ్రామాలకు వెళ్ళి పరిశీలించారు. ఇంతవరకు బాగానే ఉన్నా సహాయక చర్యల్లో యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యింది. హైదరాబాద్ వరదలప్పుడు జరిగిన తీరుగానే ప్రజలు తమ ఖర్మరా అనుకుని జీవిస్తున్నారు. ఇదే విషయమై విపక్షాలు సూటిగా విమర్శలు చేస్తున్నాయి. అది ఇస్తాం.. ఇది చేస్తాం అని బాధితులకు హామీలు గుప్పించేసి మళ్లీ ఫాంహౌస్‌కు తర్వాత ప్రగతి భవన్‌కు చేరారని అంటున్నారు. అయితే.. అప్పటికే ప్రభుత్వానికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వరద దెబ్బకు కాళేశ్వరం పంప్ హౌస్‌లు పూర్తిగా మునిగిపోయాయి. దీంతో ప్రాజెక్ట్ లోపాలపై సర్వత్రా చర్చ నడుస్తోంది. ఇలాంటి సమయంలో మళ్లీ తన పాత అస్త్రం సెంటిమెంట్‌ను కేసీఆర్ బయటకు తీశారని ఎపిలోని నాయకులు ఘాటుగానే విమర్శిస్తున్నారు. ఏపీలో నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టు వల్లే భద్రాచలం మునిగిపోతుందనేది టీఆర్ఎస్ నేతల వాదనలో పసలేదు. ఎందుకంటే పోలవరం అన్నది ఉమ్మడి ఎపిలో ఉన్నప్పటి నుంచీ ఉన్నదే. దీని కోసం ఏకంగా ఇరిగేషన్ అధికారులు సైతం రంగంలోకి దిగి వారికి వంత పాడుతున్నారు. పైగా విభజన సమయంలో విలీనం అయిన గ్రామాలు, మండలాలను విలీనం చేయాలని గులాబీ నేతలు గట్టిగా వాదిస్తున్నారు. అటు ఆంధ్రా నేతలు సైతం తగ్గడం లేదు. తెలంగాణ, ఏపీని కలిపేద్దాం అంటూ కౌంటర్ ఎటాక్ చేస్తున్నారు. నిజానికి భద్రాచలాన్ని ఏపీకి ఇచ్చేయటం సాధ్యం కాని పని.. అలాగే.. ఏపీలోని ఏడు మండలాలను తిరిగి తెలంగాణకు ఇవ్వడం కుదరదు. అయినా కూడా ఇరు రాష్ట్రాల నేతలు విమర్శల దాడి చేసుకుంటున్నారు. అంటే.. టిఆర్ఎస్ నేతలు కావాలనే సెంటిమెంట్‌ను రగిలిస్తున్నారన్నది అర్థం అవుతోందని ఎపి నేతల వాదనగా ఉంది. కాళేశ్వరం వైఫల్యాన్ని పక్కన పెట్టేందుకే ఈ డ్రామా అని విపక్షాలు సైతం ఎదురుదదాడి చేస్తున్నాయి. ఓవైపు కాళేశ్వరం లోపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తూ.. ఇంకోవైపు ఇమేజ్ డ్యామేజ్ ని కవర్ చేసుకునేందుకే కేసీఆర్ ఇదంతా చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏపీ సీఎం జగన్ ను ఇంటికి పిలిచి జలప్రలయాలు అంటే జగడాలు వీడుదామని ప్రకటించారు. నిజానికి ఇప్పుడు కూడా చేయాల్సింది అదే. గోదావరి, కృష్ణా నీటి పంచాయితీలను పరిస్కరించుకుంటామని ప్రకటించిన లక్ష్యం మేరకుముందుకు సాగాలి. వరదలతో గోదావరి నీరు వృధాగా పోకుండా కార్యాచరణ సిద్ధం చేయాలి. కలసి నడిస్తే కార్యాలు సాధించవచ్చు. ఇరు రాష్ట్రాల నేతల లక్ష్యం ఇప్పుడు అదే కావాలి తప్ప పరస్పర విమర్శలు కాదని గుర్తించాలి.

**పృధ్విరాజ్ గోసుకొండ**
ఎడిటర్

# భారీ వర్షాలతో ఉత్తర తెలంగాణకు అలర్ట్

(మొదటి పేజి తరువాయి) కి.మీ ఎత్తు వరకు కొనసాగుతుందని వాతావరణ అధికారులు తెలిపారు. ఈక్రమంలో ఈ రోజు, రేపు రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి చాలా చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలతో పాటు అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే రేపు, ఎల్లుండి రాష్ట్రంలో అక్కడక్కడా భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఇదిలావుంటే మహబూబాబాద్ జిల్లాలో వానలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు మత్తడి దుంకుతున్నాయి. కాగా, వర్షాలకు నర్సింహులపేట మండలం కొమ్ముల వంచ కొత్త చెరువు జోరుగా మత్తడి పోస్తున్నది. అయితే రోడ్డు పైనుంచి వరద పారుతుండటంతో ఆర్యభట్ట స్కూల్ బస్సు వరదల్లో చిక్కుకున్నది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి విద్యార్థులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అతా ఊపిరి పీల్చుకున్నారు.



# ఎడ్యుకేషన్ హబ్‌గా సిరిసిల్ల జిల్లా



(మొదటి పేజి తరువాయి) ఇవి రిజర్వ్ బ్యాంకు చెప్పిన లెక్కలని చెప్పారు. 2014లో తెలంగాణ జీఎస్డీపీ 5,60,000 కోట్లుగా ఉండేదని, ప్రస్తుతం 11,55,000 కోట్లని అంటే 128 శాతం పెరిగిందని వివరించారు. అదే సమయంలో జాతీయ తలసరి ఆదాయం 1,49,000 మాత్రమేనని తెలిపారు. భారత దేశంలోని 28 రాష్ట్రాల్లో తెలంగాణ భౌగోళికంగా 11, జనాభాలో 12 స్థానంలో ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. దేశానికి అన్నం పెడుతున్న రాష్ట్రాల్లో నాలుగో స్థానంలో ఉందని వివరించారు. తెలంగాణ ఆర్థికంగా అభివృద్ధి సాధించడం వల్లే గొప్పగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఎనిమిదేళ్లలో దేశానికి ఆర్థిక చోదకశక్తిగా తెలంగాణను నిలిపామని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఎనిమిదేళ్లలో దేశానికి ట్యాక్సుల రూపంలో రూ. 3,65,797 కోట్లు ఇచ్చామన్నారు. దేశం నుంచి 1,68,000 కోట్లు తిరిగి తెలంగాణకు వచ్చాయని పేర్కొన్నారు. నిధుల విషయంలోనూ స్వయం సమృద్ధి సాధించినట్లు తెలిపారు. దేశ నిర్మాణంలో తెలంగాణ గొప్ప పాత్ర వహిస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు 8 లక్షలేనని, నిరుద్యోగులు, ఫ్రెషర్స్‌కు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కలిస్తున్నామని తెలిపారు. మొదటి ఐదేళ్లలో రాష్ట్రంలో 1,32,000 ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని, రెండో దఫా 81 వేల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేశంలో ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల్లో 35 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే.. ప్రధానమంత్రి కేవలం 10 లక్షల పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించారని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగార్థులందరూ సెల్‌ఫోన్ పక్కనపెట్టి అంకిత భావంతో చదివితే రాష్ట్ర, కేంద్ర ఉద్యోగాలు చేజిక్కించుకోవచ్చని వెల్లడించారు. ప్రతిభ ప్రాతిపదికనే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు.

## ముర్ము గెలుపుతో దేశంలో కొత్త ఉత్సాహం

(మొదటి పేజి తరువాయి) ఉత్సాహం వచ్చిందని, స్వచ్ఛందంగా ప్రజలే సంబరాలు జరుపుకుంటున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వందశాతం ముర్ముకు ఓట్లెయ్యడం అభినందనీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా ద్రౌపది ముర్ముకు ఓట్లేసి గెలిపించారన్నారు. ఇవాళ రాత్రి ప్రధాని నరేంద్ర మోదీ, ప్రస్తుత రాష్ట్రపతి రామ్‌నాథ్ కొవింద్‌కు వీడ్కోలు విందు ఇవ్వనున్నారని, రేపు రాష్ట్రపతి కొవింద్ కేంద్ర మంత్రులకు, ఎంపీలకు, ప్రముఖులకు రాష్ట్రపతి భవన్‌లో విందు ఇస్తారని కిషన్ రెడ్డి తెలిపారు. కాగా అంతా ఊహించినట్లుగానే జరిగింది. 15వ రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి ద్రౌపది ముర్ము తిరుగులేని మెజారిటీతో విజయం సాధించారు. గురువారం పది గంటల పాటు జరిగిన ఓట్ల లెక్కింపులో ఆమె 64 శాతం ఓట్లు సాధించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఆమెకు 6,76,803 ఓట్లు దక్కగా, ప్రత్యర్థి, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు 3,80,177 ఓట్లు లభించాయి. రిటర్నింగ్ అధికారి పీసీ మోదీ అధికారికంగా ద్రౌపది ముర్మును విజేతగా ప్రకటించారు. ఇప్పటివరకు రాష్ట్రపతి పదవిని అధిరోహించిన వారిలో ముర్ముయే అత్యంత పిన్న వయస్కురాలు. ఆమెకు ముందున్న రాష్ట్రపతులంతా స్వాతంత్ర్యం రాకముందు జన్మించిన వారు కాగా ఆమె స్వాతంత్ర్యానంతర తరానికి చెందిన వారు. నరేంద్ర మోదీ కూడా స్వాతంత్ర్యానంతరం జన్మించిన తొలి ప్రధాని. రాష్ట్రపతి పదవికి ముర్ము ఎన్నిక తరం మార్పునకు సంకేతం. మూడో రౌండ్‌లోనే ముర్ముకు చెల్లిన ఓట్లలో 53శాతం రావడంతో ఆమె విజయం ఖాయమైంది. అప్పటికి ఇంకా పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. మూడో రౌండ్ ఫలితాలు రాగానే యశ్వంత్ సిన్హా తన ఓటమిని అంగీకరించి, కాబోయే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు శుభాకాంక్షలు తెలిపారు.

## కాళేశ్వరం డిజైన్ లోపాల వల్లే గోదావరి ముంపు



(మొదటి పేజి తరువాయి) విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో రైతులకు సహాయం అందించి.. తెలంగాణ ప్రజలకు మాత్రం కన్నీళ్లు మిగిల్చిన సీఎంగా కేసీఆర్ చరిత్రలలోకి ఎక్కాడు అని ఆమె వ్యాఖ్యానించారు. మంచిర్యాల జిల్లాలో వరద బాధితులకు భరోసా కల్పించే సమయం కూడా ముఖ్యమంత్రికి లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అన్న సందేహం ప్రజల్లో నెలకొందని ఎద్దేవ చేశారు. తక్షణమే వరద బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లోపాల వల్లే గోదావరికి ముంపు పెరిగిందని డీకే అరుణ అన్నారు. వేల ఎకరాల్లో పంటలు, పల్లెలు మునగడానికి టీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత విధానాలే కారణమని మండిపడ్డారు. సొంత రాష్ట్ర రైతులకు కన్నీళ్లను మిగిల్చిన ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్రలోకి ఎక్కారని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అన్న సందేహం ప్రజల్లో నెలకొందన్నారు.నూతనంగా నిర్మించిన మాత శిశు ఆస్పత్రి వరద ముంపునకు గురవడం కేసీఆర్ ముందుచూపునకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. తక్షణమే వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డీకే అరుణ డిమాండ్ చేశారు

## బిజెపి జెండాను చూస్తే టిఆర్ఎస్‌కు వణుకు



(మొదటి పేజి తరువాయి) అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా కార్యక్రమాలు చేస్తున్న బీజేపీ శ్రేణులను ప్రజలు ఆదరిస్తుండటంతో టీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణ తారను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన హైదరాబాదులో ప్రకటన విడుదల చేశారు. బీజేపీ నాయకులపై దాడులు చేస్తూ గ్రామాల్లోకి రానీయకుండా అడ్డుకుంటెంటే చర్యలు తీసుకోవలసిన పోలీసులు టీఆర్ఎస్ నేతలకు కొమ్ము కాస్తూ బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు ఆరోపించారు. వెంటనే అరెస్టయిన బీజేపీ నేతలను విడుదల చేయాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బండి సంజయ్ హెచ్చరించారు.

## కాళేశ్వరం విషయంలో బీజేపి టీఆర్ఎస్ కుమ్మక్క

(మొదటి పేజి తరువాయి) టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ కు వస్తున్న 7 టీఎంసిల నీరు ఏపీ సర్కార్..అక్రమ ప్రాజెక్టుల ద్వారా తీసుకెళ్తుంటే కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ నీటి వనరులను కాపాడటానికి బీజేపీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విషయంలో టీఆర్ఎస్ బీజేపీ తెలంగాణ కు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పూర్‌ఖైతే నాగార్జున సాగర్ ఎండిపోతుందన్నారు. కేంద్రం అవినీతి ప్రాజెక్టులపై ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ముందస్తు ఎన్నికలు వస్తే కాంగ్రెస్ మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### త్వరలో ఎమ్మెల్యే పదవికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా ?

# మునుగోడు దశ మారనుందా !

**కోమటిరెడ్డి అభిమానుల్లో ఆందోళన ♦ మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసమ్మతి వాదుల్లో ఆనందం**

**సమయం వచ్చినప్పుడు రాజీనామా చేస్తానన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ♦ రాజగోపాల్‌రెడ్డి రాజీనామా పై ఆసక్తి చూపని టిఆర్ఎస్**



"పార్టీ మారేందుకు సరైన సమయం రావాలి. నేను రాజీనామా చేస్తే మునుగోడుకు నిధులొస్తే, అభివృద్ధి చెందుతుంది అని అంటే తప్పకుండా రాజీనామా చేస్తా.
- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

- పార్టీ మారేందు గోడమీద పిల్లిలా సంకోచిస్తున్న కోమటిరెడ్డి
- ఉప ఎన్నిక వస్తుందా ? రాదా ? క్లారిటీ ఇచ్చేందుకు కోమటిరెడ్డి వెనుకడుగు
- బైపోల్‌లో గెలుపు వరిస్తుందా ? లేదా ? డౌట్‌తో వెనక్కు మొగ్గిన ఎమ్మెల్యే
- ఉపఎన్నికలు రాకుంటే మునుగోడు నిధులు ఇవ్వరన్న కోమటిరెడ్డి
- నా సీటు త్యాగం వల్ల మునుగోడు ప్రజలకు లాభం ఉంటుంది అంటున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### కోమటిరెడ్డి @ కాకమ్మ కథలు

- మునుగోడు నియోజకవర్గ ప్రజలతో దోబూచులాట ఆడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇకనైనా రాజీనామా చెయ్యాలి అంటూ మునుగోడు నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తన సీటు కోసమో, తన అస్థిత్వం కోసమో కాని మునుగోడు అభివృద్ధి, ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్నాడు. స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి అదునుచూసి రాజీనామా చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు వినికిడి.

హైదరాబాద్, జూలై 21 (సమ సమాజం): చాలా కాలంగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో కాని, రాహుల్, సోనియా ఈడి విచారణ సమయాల్లో కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాల్లో కోమటిరెడ్డి పాల్గొనకపోవడంతో బీజేపీ పార్టీలో చేరుతారనడానికి బలం చేకూరుతుంది. తాజాగా కేంద్ర మంత్రి అమిత్‌షాతో సమావేశం అనంతరం బీజేపీలో చేరబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాని మర్యాదపూర్వకంగా కలిశామని కోమటిరెడ్డి తెలిపారు. మరో పార్టీలో చేరితే కేసీఆర్‌ను ఓడించే పార్టీలో చేరుతానని చెప్పిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఏ పార్టీలో చేరబోతున్నారో చెప్పలేకపోతున్నారు. ఈ క్రమంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో ఎక్కువ శాతం ప్రజలు పార్టీ వీడడం వల్ల వచ్చే నష్టం ఏమీలేదని బాహాటంగా చెప్పు కుంటున్నారు. అదే స్థాయిలో ఇన్నాళ్లు కోమటిరెడ్డి సోదరులను అమితంగా అభిమానించే కోమటిరెడ్డి అభిమానుల్లో ఆందోళన వ్యక్తమౌతుంది. ఇప్పటి వరకు మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ క్యాడర్ తన మార్క్‌ను ఏర్పాటు చేసుకున్న తరుణంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బీజేపీ పార్టీలోకి వస్తే మునుగోడు నియోజకవర్గ బీజేపీ శ్రేణుల్లో కొంత అసంతృప్తి రగిలే అవకాశం ఉంది. అందుచేత క్షేత్ర స్థాయిలో మునుగోడు నియోజకవర్గ నాయకులను, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకునే పనిలో పడ్డారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని సోషల్‌మీడియా వేదికగా కోరుకుంటున్నారు. కాని పార్టీ మారేందుకు సరైన సమయం రావాలని కోమటిరెడ్డి చెప్పకనే చెప్పారు. ఇదిలా ఉంటే గతంలో హుజూరాబాద్ ఉప ఎన్నికలలో మాదిరిగా ఉత్కంఠ చెలరేగే అవకాశం లేకపోలేదు. రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ నిగ్గే అవకాశం సులువుగానే ఉంటుందని, హుజూరాబాద్ ఉపఎన్నికల మాదిరిగా అభివృద్ధి నిధులను కూడా ఉపఎన్నికల నేపథ్యంలో విడుదల అవ్వవచ్చునని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి సోషల్‌మీడియా వేదికగా బహిరంగ లేఖ రాజీనామా చేయాలంటూ ప్రజల రిక్వెస్ట్






### కాషాయ నేతలు పిలుస్తున్నా.. ఆలోచిస్తున్నా

**బిజెపిలో చేరడం అవాస్తవం: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

సరైన సమయంలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండించిన రాజగోపాల్ రెడ్డి..పార్టీ మార్పుపై గతంలో మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నానన్నారు. బీజేపీ నేతలు పిలుస్తున్నారు కానీ.. నేనే ఇంకా నిర్ణయం తీసుకోలేదని, కేసీఆర్‌ను ఓడించే పార్టీ నుంచే పోటీ చేస్తానని చెప్పారు. అమిత్ షాను కలిసింది నిజమేనని.. త్వరలోనే నా నిర్ణయాన్ని ప్రకటిస్తా అన్నారు. నా నియోజక వర్గానికి డెవలప్‌మెంట్ నిధులు రాకుండా టీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరుతారంటూ గతంలోనూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ను ఓడించే సత్తా బీజేపీకి మాత్రమే ఉందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. టీఆర్ఎస్‌ను ఓడించే పార్టీలో ఉంటానని చెప్పారు. దీంతో ఆయన బీజేపీలో చేరేందుకు సిద్ధపడినట్లు సమాచారం.

## జవహర్ బాల్ మంచు మెదక్ జిల్లా అధ్యక్షుడిగా మహేశ్ రెడ్డి నియామకం



**మెదక్, జులై 22 (సమ సమాజం):** టేక్మాల్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన మహేష్ రెడ్డి ని పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి ఆదేశానుసారం మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ దామోదర రాజనర్సింహ్మ గారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ జవహర్ బాల్ మంచు మెదక్ జిల్లా అధ్యక్షుడిగా నన్ను నియమించిన జవహర్ బాల్ మంచు రాష్ట్ర ఇన్చార్జ్ మాజీ మంత్రి గీతారెడ్డి గారి చేతుల మీదుగా గాంధీ భవన్ లొ నియామకపత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షుడు రిషికేశ్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి గారు పాల్గొన్నారు తన నియామకానికి సహకరించిన NSUI రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్న మరియు పీసీసీ నాయకులు జగ్గారెడ్డి గారు అనిల్ కుమార్ యాదవ్ గారు తన నియామకానికి సహకరించిన మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి గారికి కృతజ్ఞతలు రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో జవహర్ బాల్ మంచు బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని మహేష్ రెడ్డి తెలపడం జరిగింది.

## కౌడిపల్లి శివారులో యువకుడి దారుణ హత్య



**కౌడిపల్లి, జులై 22 (సమ సమాజం):** మెదక్ జిల్లాలో పాత కక్షలు భగ్గుమన్నాయి. కౌడిపల్లి (దాబా)పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఓ యువకుడిని దారుణ హత్య చేసి పరారయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తూప్రాన్ డీఎస్పి యాదగిరి రెడ్డి, సిఐ శ్రీధర్, కౌడిపల్లి ఎస్సై శివప్రసాద్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహాన్ని పాపన్నపేట్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన లింగంపల్లి రాజు (30)గా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్య చేసిన నిందితులు పరార్ లో ఉన్నారని త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## వీఆర్ఏలకు అన్నివేళలా అండగా ఉంటాం

**రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్**



**ఇబ్రహీంపట్నం, జూలై 22 (సమ సమాజం):** బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో కేసీఆర్ గతంలో అసెంబ్లీ సాక్షిగా ఏవైతే అసెంబ్లీలో హామీ ఇచ్చిండో వాటిని నెరవేర్చాలని వీఆర్ఏ లు తమ న్యాయమైన డిమాండ్లు, చేస్తున్న రీలే నిరాహారదీక్షకు సంఘీభావంగా ఈ రోజు ఆర్డీవో కార్యాలయం తుర్కయంజాల్ ఎదుట తలపెట్టిన దీక్షలో సంఘీభావం తెలియజేస్తూ, బహుజన సమాజ్ పార్టీ వీఆర్ఏ లకు అన్ని విధాలుగా అండగా ఉంటది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కందికంటి విజయ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి జగన్ జి, జిల్లా కార్యదర్శి అసెంబ్లీ ఇంచార్జి పల్లటి రాములు, అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బోళ్ల గణేష్ ముదిరాజ్, అబ్దుల్లాపూర్ మెట్ మండల కన్వీనర్ బంగారి మైసయ్య, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు యంజాల ప్రహ్లాద్, తుర్కయంజాల మున్సిపాలిటీ అధ్యక్షులు వద్దిగల్ల బాబు, కార్యదర్శి జంతుక సైదులు, కోశాధికారి పట్నం రమేష్ కురుమ, సత్యం, రాజు, లక్ష్మీపతి, గౌరెల్లి సెక్టార్ అధ్యక్షులు చిత్రం కృష్ణ, మొండి గౌరేల్లీ సెక్టార్ అధ్యక్షులు కట్టెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం జూలై 22 (సమ సమాజం):** ఇబ్రహీంపట్నం టౌన్ పరిదిలో కరెంట్ ఏడి ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కు ముఖ్య అతిధులుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుస్సు మధుసూదన్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ, మండలంలోని తులేకాలన్ గ్రామంలోని పంబలి లక్ష్మమ్మ యొక్క ఆవు కరెంట్ షాక్ కు గురై చనిపోవడం జరిగింది. గతంలో కూడ ఇలాంటి ఘటనల వల్ల మూగ జీవులు చనిపోయాయని ఎన్ని సార్లు కరెంటు అధికారులకు విన్నవించిన నిర్లక్ష్య వైఖరి వ్యవహిస్తున్నారు అని అన్నారు. ట్రాన్స్ఫరం చుట్టూ ఎలాంటి కంచె లేకపోవడంతో ప్రమాద హెచ్చరిక గుర్తులు లేకుండా ఉండటంతో ఈ ప్రమాదాలు జరిగుతున్నాయి కావున ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కరెంటు అధికారులు చర్యలు తీసుకునేలా చూడాలని కరెంట్ అధికారి ఎడి కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. సామెల్, జగదీష్, మండల కార్యదర్శి సి ఎచ్. జంగయ్య, డి.గణేష్, రమేష్, భాస్కర్, రమేష్, సంజీవ,యాదగిరి,మైసయ్య, రాజు, జంగయ్య, లక్ష్మమ్మ, పాండు, మహేష్, శివ, ప్రవీణ్, నర్సింహా, దాసు తదితరులు పాల్గొన్నారు.

### జీతం రావడం లేదంటూ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్, జులై 22 (సమ సమాజం):** సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి దేవాలయ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం కలకలం రేపుతోంది. గత మూడు నెలలుగా జీతం రావట్లేదంటూ ఉద్యోగి వెంకటేష్ ఆలయం ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. వెంటనే మహంకాళి పోలీసులు అతడిని వారించి అదుపులోకి తీసుకున్నారు. తనకు జీతం రాకుండా ఆలయ ఈఓ అడ్డుకుంటున్నాడని వెంకటేష్ ఆరోపించాడు. అయితే వెంకటేష్కు ఇటీవలే పర్మినెంట్ అవ్వడంతో జీతం ఆలస్యమయ్యిందని ఈవో చెప్పుకొచ్చారు. కమిషనర్ కార్యాలయం నుంచి రావాలని, రెండు రోజుల్లో జీతం వస్తుందన్నారు. వెంకటేష్ దాదాపు రూ.20 లక్షలు అప్పులు చేసాడు అప్పుల బాధతోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఈవో వెల్లడించారు.

## గిరిజన సమస్యలకు బిజెపితోనే పరిష్కారం

**పోడు సమస్యలు పరిష్కరించడంలో కెసిఆర్ విఫలం**

**ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారు: ఎంపి**

**న్యూఢిల్లీ, జులై 22 (సమ సమాజం):** గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యను బిజెపి మాత్రమే పరిష్కరించగలదని ఆదిలాబాద్ ఎంపి సోయం బాబూరావు అన్నారు. గిరిజనలుకు న్యాయంచేయాలన్న సంకల్పం మోడీకి ఉందన్నారు. అందుకే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మను ఎన్నుకుని నిరూపించారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కుర్చీ వేసుకుని పోడు సమస్యలు పరిష్కరిస్తానన్న సిఎం కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి రావటం ఖాయమని, రేవంత్ నాయకత్వంలో యువత, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజల గోస బజెపి భరోసాతో ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. ఆదివాసీ గూడాల్లో పోడు భూముల సమస్యను సాకుగా చూపి తెలంగాణ ప్రభుత్వం అటవీ, పోలీసు శాఖల అధికారులు ఆదివాసీలపై దాడులకు పాల్పడుతున్నారని ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావ్ అన్నారు. తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల సమస్యలకు పరిష్కారం లభించక పోగా అటవీ అధికారులు ఫారెస్టు భూములను లాక్కొని ఆదివాసీ గూడాల నుంచి అడవి బిడ్డలను తరిమేందుకు కుట్రలు చేస్తున్నారని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఇటీవల మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలంలోని కోయపోషగూడ గ్రామంలో అటవీ బిడ్డలపై ఫారెస్టు, పోలీసు అధికారులు దాడులు చేసి గాయపర్చడంతో పాటు కేసులు బనాయించారన్నారు. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పరిధిలో అటవీ భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వకుండా నిర్బంధకాండను కొనసాగిస్తున్నారన్నారు. కోయపోషగూడలో 12మంది మహిళలను అధికారులు జైళ్లకు పంపించడం తీవ్రమైన చర్యగా పరిగణిస్తున్నామన్నారు. ఈవిషయాన్ని మానవహక్కుల కమిషన్ జాతీయ చైర్మన్తో పాటు అధికారులు ఆవేదన వ్యక్తపరిచారని అన్నారు. జరిగిన సంఘటన పై నివేదికలు తెప్పించుకుంటామని వివరించారని ఎంపీ తెలిపారు.

# చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ



**నిర్మల్, జులై 22 (సమ సమాజం):** జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం గొడుగులు పంపిణీ చేశారు. నిర్మల్ గాంధీ పార్క్ కూరగాయల మార్కెట్లో గురువారం ఉదయం కూరగాయలు అమ్మేవారికి మంత్రి గొడుగులు అందజేశారు. ఐకేఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ కన్వీనర్ అల్లోల గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 గొడుగులు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. గత కొన్ని రోజులుగా నిర్మల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో రోడ్డు పక్కన, కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఉపశమనం పొందేందుకు తమ వంతుగా ఎఐకీ ఫౌండేషన్ తరపున గొడుగులు పంపిణీ చేస్తున్నామని ట్రస్ట్ కన్వీనర్ గౌతమ్ రెడ్డి తెలిపారు. రోజంతా ఎండనక, వాననక చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న మహిళలు, వృద్ధులకు నీడనివ్వాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ధర్మజి రాజేందర్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, స్థానిక కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేందర్, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, ముత్యం రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు మరింత విస్తృతం

**ఇక సాయంత్రం కూడా ఓపి సేవలకు ఉత్తర్వులు**



**హైదరాబాద్, జులై 22 (సమ సమాజం):** రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ హాస్పిటల్స్కు రోగుల తాకిడి ఎక్కువైనందున.. ఇక నుంచి సాయంత్రం కూడా ఓపీ సేవలు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్రావు ఆదేశాల మేరకు దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఆ శాఖ జారీ చేసింది. అన్ని ప్రభుత్వ, మెటర్నిటీ హాస్పిటల్స్లో ప్రతి రోజు ఉదయం 7:30 గంటలకే ఓపీ స్లిప్స్ పంపిణీ ప్రారంభించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇక మొదటి పేషెంట్ నుంచి చివరి రోగి వరకు అందర్నీ వైద్యులు పరీక్షించాలి. అన్ని పనిదినాల్లో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు కూడా ఓపీ సేవలను అందుబాటులోకి తేవాలని ఆదేశించింది. మార్నింగ్ టైమ్లో రక్త నమూనాలను సేకరించి సాయంత్రం వరకు రిపోర్ట్స్ రెడీ చేయాలని చెప్పారు. సాయంత్రం ప్రారంభమయ్యే ఓపీ సేవల్లోనే సంబంధిత రోగులకు మందులు రాసి పంపించాలన్నారు. ఓపీ సమయాల్లో తప్పకుండా ల్యాబ్లు కూడా పని చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నిజాంను నిగ్గదీసిన కవి దాశరథి

**నేడే దాశరథి కృష్ణమాచార్యుల 98వ జయంతి.**



**వరంగల్, జులై 22 (సమ సమాజం):** దాశరథి కృష్ణమాచార్య వరంగల్ జిల్లా మానుకోట తాలూకా చిన్నగూడూరు గ్రామంలో జూలై 22, 1925న జన్మించాడు. వెంకటమ్మ, వెంకటాచార్యులు ఆయన తల్లిదండ్రులు. తల్లి నుండి మానవత్వం, తండ్రి నుండి పాండిత్యం అతనికి చిన్ననాటి నుంచే ఒంటబట్టాయి…'ఓ నిజాము పిశాచమా! కానరాడు..నిన్ను బోలిన రాజు మాకెన్నడేని..తీగలను తెంపి అగ్నిలోకి దింపినావు..నా తెలంగాణ కోటి రత్నాల వీణ..ఈ పద్యం వినని, తెలియని తెలంగాణావాడుండడు. ఒక్కోసారి అన్పిస్తుంది ఇలాంటి పద్యాలే కవులు రాయకపోతే తెలంగాణ ప్రాంతీయ స్పృహ అందరిలో పుట్టేదా? అని. అటువంటి పద్యాలు, వచనాలు ఎన్నో ఈనేలన పురుడు పోసుకున్నాయి. మానులై ఎన్నో విజయాలూ అందించుటలో సహకరించాయి. అలాంటి ఉద్యమ సాహిత్యం, అభ్యుదయ సాహిత్యంలో తెలంగాణా అనగానే సాధారణంగా గుర్తొచ్చే కవి దాశరథి కృష్ణమాచార్యులు.నిజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థను, పెట్టుబడిదారి వ్యవస్థను, అన్యాయం, అధర్మం ఉన్న ప్రతి చోటా కవితాశక్తి ధిరోదాత్తుడై కనిపించినవాడు దాశరథి. ఆయనలోని కవితాధార ఎందరో పీడించేవారిని గజగజ వణికించింది. అది అగ్నిధారై ప్రవహించింది. రుద్రవీణై వినిపించింది. అమృతాభిషేకం కురిపించి కవితా పుష్పకంలో వికసించింది. అట్లాంటి తెలంగాణా వైతాళికుడు దాశరథి. దగాకోరు బడాచోరురజాకారు పోషకుడవువూళ్ల కూళ్లు అగ్గివెట్టిఇళ్లన్ని కొల్లగొట్టిపెద్దరికం చేస్తావాదిగి పొమ్మని– దిగి పొమ్మని పదేపదే అనేస్తానుదిగిపోవోరు–తెగిపోవోరు' అంటూ నిజాంను నిలదీశాడు. తర్వాత అరెస్టయి నిజామాబాద్ జైల్లో బంధించబడినాడు. అయిననూ ఎక్కడా వెనుదిరగక అనేకనేక రచనలు నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ జైలు గోడలపై బొగ్గుతో రాసి మన తెలంగాణ మట్టి పౌరుషాన్ని అడుగడుగునా ప్రదర్శించిన అసలైన, నిఖార్సయిన తెలంగాణా కవి దాశరథి కృష్ణమాచార్యులు.

## మైనార్టీ గురుకులంలో లీకేజీలు

**తొలి మరమ్మత్తులకు మంత్రి ఆదేశాలు**

**నిర్మల్, జులై 22 (సమ సమాజం):** జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సందర్శించారు. వర్షాలు, లీకేజీల వల్ల పాఠశాల ప్రాంగణం తరగతి గదుల్లో నీరు నిలవడాన్ని గమనించిన మంత్రి.. వెంటనే అక్కడ నుంచే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. వర్షాల వల్ల విద్యార్థులకు తలెత్తిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని, వంటకాలను, వంట సామానులను పరిశీలించారు. విద్యార్థినిలతో ముచ్చటించి బోధన, కనీస వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన తాజా ఆహారాన్ని అందించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

### ఇడి చీఫ్గా బండి సంజయ్ నియమించారా ?

(మొదటి పేజి తరువాయి) నువ్వు కూడా ఈడీ విచారణకు వెళ్లాల్సి ఉంటది.. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను రూ.30వేల కోట్ల నుంచి లక్ష కోట్లకు పెంచారు' అంటూ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన కామెంట్లపై ట్విట్టర్ వేదికగా మంత్రి కేటీఆర్ స్పందించారు. బండి సంజయ్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగానే కాదు.. ఈడీ సారథిగా కూడా నియమించినందుకు ధన్యవాదాలు అంటూ కేటీఆర్ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. బుల్ ఇంజిన్ సర్కార్ అంటే గుర్తుకొస్తోంది.. నిజానికి ఈ దేశాన్ని నడిపే డబుల్ ఇంజన్ 'మోడీ / ఈడీ' అని ఇప్పుడే మేము గ్రహించాము.. అని ఎద్దేవా చేశారు. కాగా, రైళ్లలో సీనియర్ సిటిజన్లకు రాయితీ ఎత్తివేత నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ను మంత్రి కేటీఆర్ కోరారు. రాయితీ ఎత్తివేయాలన్న నిర్ణయం బాధాకరమని అన్నారు. పెద్దలను జాగ్రత్తగా చూసుకోవడం మన బాధ్యతే కాదు, విధి కూడా అని కేంద్ర మంత్రికి కేటీఆర్ ట్వీట్ చేశారు.

## గరీబ్ కళ్యాణ్ యోజనను విస్మరించరాదు

**తెలంగాణకు కేంద్రమంత్రి హెచ్చరిక**



**న్యూఢిల్లీ, జులై 22 (సమ సమాజం):** కేంద్రం ప్రకటించిన ఉచిత బియ్యాన్ని తప్పకుండా పంపిణీ చేయాల్సిందేనని కేంద్రమంత్రి పియూష్ గోయల్స్పష్టం చేశారు. ఉచిత బియ్యం పంపిణీపై శుక్రవారం ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ... ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా తీసుకోవడం లేదని విమర్శించారు. ఉచిత బియ్యాన్ని తప్పకుండా పంపిణీ చేయాల్సిందేనన్నారు.రాష్ట్రాలు ఉచిత బియ్యం పంపిణీని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఉచిత బియ్యాన్ని తెలంగాణ సరిగ్గా పంపిణీ చేయడం లేదని.. అందుకే తెలంగాణపై ఒత్తిడి తీసుకురావాల్సి వచ్చిందని అన్నారు. ఏపీతో కూడా ఉచిత బియ్యం పంపిణీపై మాట్లాడుతున్నామని, త్వరలో అక్కడ కూడా ఉచిత బియ్యం పంపిణీ సవ్యంగా చేస్తారని అనుకుంటున్నానని పియూష్ గోయల్ అన్నారు.

# బిజెపి ఝూటా మాటలునమ్మొద్దు



(మొదటి పేజి తరువాయి) పనులు చేస్తున్నామని మంత్రి హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో మంత్రులు హరీశ్ రావు, సత్యవతి రాథోడ్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..గత 5 ఏళ్లలో రు. 36 కోట్లతో రోడ్లు ఏర్పాటు చేశాం. జిల్లాలో 54 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామన్నారు. ప్రతి కొత్త బిల్డింగ్ కు రూ.25 లక్షలు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. 70 ఏళ్లలో కనీసం ఒక్క గిరిజన పాఠశాల లేదు. భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక నాలుగు పాఠశాలలు మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. మంచినీళ్ల కోసం ఇక్కడి ప్రజలు ఎంతో ఇబ్బంది పడేవారు. నీళ్లు మోసి భుజాలు కాయలు కాసేవి. సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి లాగే మిగతా రాష్ట్రాల్లో ఎందుకు 2016 ఇవ్వడం లేదని నిలదీశారు. కావ్పు కావాలంటే నాడు బీదర్ పోయేవాళ్లు. ఇప్పుడు కర్ణాటక నుంచి ఇక్కడికి వస్తున్నారని మంత్రి తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు గిరిజన పల్లెలు ఎలా ఉండే ఇప్పుడు ఎలా మారి పోయాయో ఆలోచించాలన్నారు. ఎస్టీ ప్రజల చిరకాల ఆకాంక్షను సీఎం కేసీఆర్ నెరవేర్చారు. ఎన్నో తండాలకు రోడ్లు వేసామన్నారు. సీఎం కేసీఆర్కు గిరిజనులు అంటే ఎంతో ప్రేమ అన్నారు.

## కాళేశ్వరంపై సుప్రీం విచారణ

**తదుపరి విచారణ 27కు వాయిదా**

**న్యూఢిల్లీ, జులై 22 (సమ సమాజం):** కాళేశ్వరం ప్రాజెక్టు పరిహారం, నిర్వాసితుల సమస్యలపై సుప్రీంకోర్టు విచారణచేపట్టింది.కాళేశ్వరం ప్రాజెక్టు పరిహారం, నిర్వాసితుల సమస్యలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు విస్తరణను వ్యతిరేకిస్తూ భూనిర్వాసితులు.. సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దాఖలైన ఆరు పిటిషన్లు కలిపి ఒకేసారి విచారిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. తదుపరి విచారణ ఈనెల 27కు వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది.

### పోలవరం ప్రాజెక్ట్ లాభమా..నష్టమా ?

**ఇంకా ఎందుకీ వివాదాలు చెలరేగుతున్నాయి**

**పరస్పర విమర్శలతో సాధించేదేమిటి**

**ఖమ్మం/అమరావతి, జులై 22 (సమ సమాజం):** గోదావరి వరదల పుణ్యమా అని తెలుగు రాష్ట్రాల మధ్య పోలవరం వివాదం రాజుకుంది. రాజుకుందనే బదులురాజేలా చేస్తున్నారు. కావాలనే నేతలు పోలవరాన్ని అడ్డంపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఎనిమిదేళ్లుగా దీనిని పూర్తి చేయడంలో ఎపి పాలకులు పూర్తిగా విఫలం అయ్యారు. చంద్రబాబు ఐదేళ్లకాలం,జగన్ మడూళ్ల కాలంలో ఇది అనకొండలా సాగుతోందే తప్ప పూర్తి కావడం లేదు. చంద్రబాబు వల్లే పోలవరం ఆసల్యం అయ్యిందని మంత్రి అంబటి రాంబాబు పదేపదే విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో పోలవరంపై ఇరు రాష్ట్రాల మంత్రులు పరస్పరం ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో మరోసారి రాజకీయ దుమారం చెలరేగింది. పోలవరం ప్రాజెక్టుతోనే భద్రాచలం ముంపునకు గురవుతోందని మంత్రి పువ్వాడ అజయ్ ఆరోపించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పోలవరం పూర్తికాకముందే వరదముప్పు భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, మణుగూరు మండలాలతో పాటు ఏపీలో విలీనమైన ఐదు గ్రామాల ప్రజలను అతలాకుతలం చేసిందన్నారు. పోలవరం పూర్తయితే తెలంగాణాలో లక్ష ఎకరాలు మునిగిపోవటమే కాకుండా, భద్రాచలంతో పాటు కిన్నెరసాని డ్యామ్, ఇతర ప్రాంతాలు ముంపు బారిన పడతాయన్నారు. పోలవరం ప్రాజెక్టును 45.7అడుగుల ఎత్తులో నిర్మించటం పట్ల తమకు అభ్యంతరం లేదని, కానీ నీటినిల్వ సామర్థ్యాన్ని 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. వాస్తవంగా గోదావరికి వరద వస్తే ఉపనదుల ద్వారా ధవళేశ్వరం చేరుతుందని, అక్కడి నుంచి నీటిని సముద్రంలో వదులుతారన్నారు. అయితే పోలవరం ప్రాజెక్టులో సామర్థ్యానికి మించి నీరువస్తే, ఆ నీటిని ధవళేశ్వరానికి మళ్లిస్తే, ముప్పు తప్పదన్నారు. వాస్తవంగా ధవళేశ్వరం నీటినిల్వ సామర్థ్యం 36లక్షల క్యూసెక్కులేనని మంత్రి తెలిపారు. తెలంగాణలో ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టులో నీటినిల్వ సాధారణంగానే ఉందని, అయినా ఐదు రోజుల్లో గోదావరి వరద కేవలం 23,24 అడుగుల మేర మాత్రమే తగ్గడానికి పోలవరమే కారణమన్నారు. పోలవరం ప్రాజెక్టులో 195టీఎంసీల నీళ్లు ఉండాలని నిర్ణయించారని, అందులో 75టీఎంసీల నీళ్లు కాలువల ద్వారా పంట పొలాలకు మళ్లిస్తారన్నారు. అంటే 120 టీఎంసీల నీళ్లు ఎప్పుడూ ఉంటాయని, బ్యాక్వాటర్ పేరుతో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ రాక్ఫిల్, కాపర్డ్యాం పైనుంచి ఇప్పటికే నీళ్లు ప్రవహిస్తున్నాయని వివరించారు. నిర్ణయించిన నీటినిల్వ సామర్థ్యం లేని పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేంద్రబృందం సమగ్ర దర్యాప్తు చేయాలని మంత్రి పువ్వాడ డిమాండ్ చేశారు. అలాగే ముంపునకు గురైన ఆంధ్రాలోని ఐదు గ్రామాలను తెలంగాణలో తిరిగి కలపాలని మంత్రి పువ్వాడ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆంధ్రాలో విలీనమైన గ్రామాల్లో కేంద్రబృందం తిరిగే పరిస్థితి లేదని, వారికి పునరావాసం కల్పించాలన్నా తెలంగాణా ప్రాంతంలోనే సాధ్యమన్నారు. మొత్తంగా ఇప్పుడీ సమస్యతో అసలు సమస్యలు పక్కకు పోయాయి.




# చలన చిత్రం

## విజయ్ దేవరకొండను కరణ్ డైరెక్ట్ చేస్తాడా ?

### లైగర్ ట్రైలర్‌తో పెరిగిన క్రేజీ



రౌడీ విజయ్ దేవరకొండ- రణ్ వీర్ సింగ్ కాంబినేషన్ తో కరణ్ జోహార్ భారీ మల్టీస్టారర్ తెరకెక్కిస్తారా? అంటే.. అవుననే సంకేతాలు అందాయి. కరణ్ 'ఎస్- నేనే దర్శకుడిని' అని అనడంతో దీనిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ఇది సెట్స్ కెళ్లేందుకు చాలా సమయం పడుతుందనేది ఓ విశ్లేషణ. టాలీవుడ్ లో క్రేజీ హీరోగా ఎదిగేసిన విజయ్ దేవరకొండ ఇప్పుడు లైగర్ తో పాన్ ఇండియా హీరోగా పాపులరైపోతున్నాడు. లైగర్ జయాపజయాలతో సంబంధం లేకుండా అతడు ఇప్పటికే హిందీ బెల్ట్ లో ఫాలోయింగ్ తెచ్చుకున్నాడు. ఇంతకుముందు విడుదలైన లైగర్ ట్రైలర్ తెలుగు- హిందీ ఆడియెన్ లో బోలెడంత క్రేజ్ తెచ్చింది. ముఖ్యంగా హిందీ బెల్ట్ కి ఇది బాగా కనెక్టయిపోయిందంటూ ప్రచారం సాగిపోతోంది. అంతగా నిర్మాత కరణ్ జోహార్ అద్భుత ఎ÷-లానింగ్ తో ఈ మూవీకి హైప్ తెస్తున్నాడు. లైగర్ టీమ్ ఒకే రోజు రెండు పెద్ద నగరాల్లో ప్రమోషన్ చేసింది. ఈ సినిమా ట్రైలర్ వేడుకను డిఫరెంట్ గా ఎ÷-లాన్ చేసారు. లైగర్ ముంబై మీడియా మీట్ లో బోలెడన్ని ఛమక్కులు ఇప్పుడు హాట్ టాపిగ్గా మారాయి. ట్రైలర్ ఈవెంట్ కి హీరో రణవీర్ సింగ్ రాకతో మరో లెవల్ లో ఎనర్జీ వచ్చింది. కరణ్- దేవరకొండ టీమ్ కి అతడు బోలెడంత ఎనర్జీని ఇచ్చాడు. అయితే మీడియా ఇంటరాక్షన్ సమయంలో రణ్ వీర్- విజయ్ ఒకరి చొక్కాలను మరొకరు మార్చుకోవడమే కాకుండా.. వేదికపై పారవశ్యంలో కలిసి డ్యాన్స్ చేయడాన్ని చూస్తూ .. జర్నలిస్టులు కరణ్ ను ఆ ఇద్దరినీ కలిపి మల్టీ-స్టారర్ చేయబోతున్నారా? అని ప్రశ్నించారు. 'నిజాయితీగా చెప్పాలంటే రణ్వీర్ -విజయ్ డిలను కలిపి దర్శకత్వం వహించడం నాకు చాలా ఆనందంగా ఉంటుంది. ఎందుకంటే రణవీర్ కి 'ఇద్దరు హీరోల' ప్రాజెక్ట్ చేయడానికి సంకోచించడు' అని కరణ్ అన్నారు. ఫ్యాషన్ ఎంపికల విషయంలో ఎనర్జిటిక్ రణ్ వీర్ సింగ్ ని అనుసరిస్తాడు విజయ్ దేవరకొండ. స్టైల్ కంటెంట్ లో అతడిని చాలాసార్లు ఇమ్మిటేట్ చేసి యువతరంలోకి దూసుకెళ్లాడు. అలాంటిది ఇప్పుడు రణవీర్ తో కలిసి విజయ్ దేవరకొండ ఒకే వేదికను పంచుకున్నాడు. ఈ వేదికపై చొక్కాలు ఒకరి నుంచి ఒకరు ఎక్స్ ఛేంజ్ చేసుకుని డ్యాన్సులేస్తూ కనిపించారు ఇద్దరూ. దీంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేవ్. విజయ్ దేవరకొండ లైగర్ ఈవెంట్ లో చప్పల్స్ ధరించడం కూడా బాలీవుడ్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ఇలా చెప్పులు ధరించడంపై రణవీర్ సింగ్ అతన్ని ట్రోల్ చేశాడు. 'భాయ్ కా స్టైల్ దేఖో' అని వ్యాఖ్యానించాడు. ముంబై లో లైగర్ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ చప్పల్స్ ధరించడం గురించి రణవీర్ సింగ్ చాలా విషయాలు చెప్పాడు. ఈ ఈవెంట్లో విజయ్ దేవరకొండ హవాయి చెప్పులు ధరించి ఆశ్చర్చపరిచాడు. విజయ్ బ్లాక్ టీషర్ట్ ధరించి లేత గోధుమరంగు కార్గో ప్యాంట్ తో కనిపించాడు.. కానీ వైట్ చప్పల్స్ తో స్టైల్ కంటెంట్ కి కొత్త నిర్వచనం ఇచ్చాడు. అయితే రణ్ వీర్ అతన్ని జాన్ అబ్రహంతో పోల్చాడు. జాన్ కూడా ఈవెంట్ లలో చప్పల్స్ తో కనిపించాడని తెలిపాడు.

## తమిళంలోనూ బిజీగా రష్మిక మందన్నా



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా దూసుకెళ్తున్న రష్మిక.. 'పుష్ప' తర్వాత ఇతర భాషల్లోనూ ఫుల్ బిజీ అయింది. హిందీతో పాటు తమిళంలోనూ వరుస అవకాశాలు అందుకుంటోంది. ప్రస్తుతం తమిళ హీరో విజయ్‌కి జంటగా 'వారసుడు' చిత్రంలో నటిస్తోందామె. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇదింకా సెట్స్‌పై ఉండగానే రష్మిక తమిళంలో మరో చాన్స్ అందుకున్నట్లు తెలుస్తోంది. విక్రమ్ హీరోగా పా.రంజిత్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందబోతోంది. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఇటీవలే పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. కేజీయఫ్ మైన్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో హీరోయిన్ పాత్రకు రష్మికను సంప్రదించినట్టు తెలుస్తోంది. విక్రమ్ లాంటి వెర్సటైల్ యాక్టర్ నటిస్తుండటం, త్రీడీలో రూపొందుతున్న భారీ చిత్రం కావడంతో ఆమె కూడా ఈ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. కోలీవుడ్‌లోనే కాదు.. బాలీవుడ్‌లోనూ ఆమె మరో కొత్త సినిమాకి ఓకే చెప్పిందట. టైగర్ ష్రాఫ్ హీరోగా శశాంక్ ఖేతన్ డైరెక్షన్‌లో ఓ సినిమా మొదలు కానుంది. కరణ్ జోహార్ నిర్మించనున్న ఈ చిత్రంలో రష్మికనే హీరోయిన్‌గా తీసుకున్నారట. సెప్టెంబర్ నుంచి పోర్చుగల్‌లో ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ కానుంది. రీసెంట్‌గా టైగర్‌తో కలిసి ఓ యాడ్‌లో కూడా నటించింది రష్మిక. ఇప్పటికే రెండు బాలీవుడ్ సినిమాల షూట్స్ కంప్లీట్ చేసి, 'యానిమల్' షూటింగ్‌లోనూ పాల్గొంటోంది. మరోవైపు ఆమె కీలకపాత్ర పోషించిన తెలుగు చిత్రం 'సీతారామం' వచ్చే నెల 5న విడుదల కాబోతోంది. 'పుష్ప 2' షూట్ స్టార్ట్ కావాల్సి ఉంది.



## సమంత కాఫీ విత్ కరణ్ అక్షయ్‌తో కలసి పాల్గొన్న సామ్

బాలీవుడ్ దర్శకనిర్మాత కరణ్ జోహార్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ప్రముఖ సెలబ్రిటీ టాక్ షో 'కాఫీ విత్ కరణ్' 7వ సీజన్ మొదలైన సంగతి తెలిసిందే. ఈ షోలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత పాల్గొన్నారు. ఇందులో బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్‌తో కలిసి సామ్ సందడి చేయగా..ఈ లేటెస్ట్ ఎపిసోడ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఓటీటీలో గురువారం రాత్రి నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో సామ్ తన కెరీర్ గురించి.. వ్యక్తిగత జీవితం.. పెళ్లి, విడాకులపై ఊహించని విధంగా స్పందించింది. దీనిలో భాగంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ గురించి కీలక వ్యాఖ్యలు చేసింది సమంత. కరణ్ రాపిడ్ ఫైర్‌లో భాగంగా కొన్ని ప్రశ్నలకి ఒక్క మాటలో సమాధానం చెప్పాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ కి ఒక ఇంట్రెస్టింగ్ ట్యాగ్ ని ఇవ్వడం ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిగా మారింది. చరణ్ గురించి ఒక్క మాటలో చెప్పాలని కరణ్ అడుగగా..దానికి సమంత 'ఓ జి' అంటూ సమాధానం చెప్పింది. ఈ 'ఓ జి' అంటే చరణ్ ఒక 'ఒరిజినల్ గ్యాంగ్ స్టర్' అని అదిరిపోయే ట్యాగ్ ని చెప్పింది. దీనితో ఇప్పుడు ఈ స్టేట్మెంట్ నెట్టింట బాగా వైరల్ అవుతోంది. కాగా, చరణ్ – సమంత కలిసి 'రంగస్థలం' సినిమాలో నటించిన సంగతి తెలిసిందే. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించారు. ఇక గత కొంత కాలంగా రంగస్థలం సినిమాకు సీక్వెల్ చేయాలనే ఎ÷-లాన్‌లో సుకుమార్ ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే ఈ సీక్వెల్‌లో కూడా చరణ్ సరసన సమంత నటిస్తుందో లేదో చూడాలి. ప్రస్తుతం వరుసగా ప్రాజెక్ట్స్‌తో చాలా బిజీగా ఉంది సామ్.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at Panidhar **PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**, RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in